

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 295 ఆదివారం 25 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



క్రిప్టో ఆస్తులు, ఏఐపై ప్రత్యేక దృష్టి

- 46 ఆర్థిక అంశాలపై పార్లమెంటరీ కమిటీ అధ్యయనం
- 2026-27 ఆర్థిక సంవత్సరానికి కీలక అంశాలను ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం ఎంపిక
- క్రిప్టో, ఆర్థిక రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై ప్రత్యేకంగా పరిశీలనచనుంది



మోదీ ఫొటోకు క్షుద్రపూజలు!

- కేసు నమోదు చేసిన పోలీసులు
- ప్రధాని మోదీ ఫొటోకు క్షుద్రపూజలు చేసిన వీడియో ఆన్‌లైన్‌లో హల్‌చల్
- దీనితో ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- ఏపీకి తుపాను గండం..
- అధికారులతో చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- బంగాళాఖాతంలో వాయుగుండం
- కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం
- సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేయాలని స్పష్టీకరణ
- సహాయక చర్యల కోసం టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని సూచన



అమరావతి

బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) అధికారులతో ఆయన సమావేశమై పరిస్థితిని అంచనా వేశారు. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే ప్రమాదం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. - మిగతా3లో



అంజలి పెళ్లికి మరో వేదిక చూసుకోగలవు

- షర్మిలకు వైఎస్ జగన్ లేఖ
- వైఎస్ షర్మిల కుమార్తె అంజలి పెళ్లి విషయంలో జగన్‌పై జరుగుతున్న ప్రచారంపై వైఎస్సార్సీపీ స్పందించింది
- షర్మిలకు ఈనెల 9న జగన్ రాసిన లేఖను ఆ పార్టీ విడుదల
- బెంగళూరు నివాసానికి బదులుగా వివాహ వేడుకల కోసం వేరే కన్వెన్షన్ సెంటర్ లేదా డెస్టినేషన్ వెడ్డింగ్ వేదికను ఎంచుకోవాలని సూచన
- ఈ నివాసంలో పెండ్లి జరిపించడం వల్ల తన వ్యక్తిగత గోప్యతతో పాటు అత్యంత కీలకమైన భద్రత సమస్యలు తలెత్తుతాయి



ఫ్రాన్స్ నిరసనల్లో అరాచకం.. దుకాణాల లూటీ

- ఫ్రాన్స్‌లో అల్లర్ల నేపథ్యంలో వేల సంఖ్యలో దుకాణాల దోపిడీ
- దోచుకున్న లగ్జరీ వస్తువులు ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో ప్రత్యక్షం
- అమెజాన్, వింటెడ్ వంటి సంస్థలతో ప్రభుత్వం అత్యవసర సమావేశం
- అక్రమ అమ్మకాలను అడ్డుకోవాలని టెక్ కంపెనీలకు కఠిన ఆదేశాలు
- దొంగసొత్తు అమ్మితే కఠిన శిక్షలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

ఏపీని సెమీకండక్టర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం మద్దతు



- ఢిల్లీలో అమిత్ షా, అశ్విని వైష్ణవ్‌లతో చంద్రబాబు భేటీ.. రైల్వే, ఐటీ రంగాల్లో కీలక హామీలు
- రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ అంశాలపై అమిత్ షా, చంద్రబాబు మధ్య చర్చ
- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తోనూ సమావేశమైన ముఖ్యమంత్రి
- ఏపీలో రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- విశాఖ నుంచి బెంగళూరుకు వందే భారత్ స్లీపర్ రైలుకు ఆమోదం
- రాష్ట్రంలోని 9 పోర్టులకు రైల్వే కనెక్టివిటీ కల్పించేందుకు అంగీకారం
- విజయవాడ బైపాస్ సహా పలు కీలక రైల్వే ప్రాజెక్టులను ప్రతిపాదించిన సీఎం

అమరావతి

ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో జరిపిన సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే, ఐటీ రంగాల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో జరిపిన భేటీలో పలు కీలక హామీలు, ఆమోదాలు లభించాయి. రాష్ట్ర భవిష్యత్‌కు అత్యంత కీలకమైన సెమీ కండక్టర్ డిజైన్, ఏఐ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో - మిగతా3లో

రాహుల్ ఓట్ చోరీ ర్యాలీ సిక్కుల గాయాలపై కారం చల్లడమే

- కాంగ్రెస్ అగ్రనేతపై బీజేపీ ఫైర్
- నవంబర్ 1న ర్యాలీ నిర్వహణపై ఇండి కూటమిలోని పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదు
- బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్
- ఎవరు చెప్పినా వినకుండా రాహుల్ తన పంతం నెగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు





ఢిల్లీలో అత్యుత్తమ గాలి నాణ్యత నమోదు

- దశాబ్ద కాలంలో ఇదే బెస్ట్!
- అక్టోబర్ 24న 191గా నమోదైన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ప్రభుత్వ నిరంతర చర్యల వల్లే ఇది సాధ్యమైందన్న ఢిల్లీ పర్యావరణ మంత్రి
- గత 24 గంటల్లో వేలాది వాహనాలకు చలాన్లు, వ్యర్థాల తొలగింపు
- కాలుష్య నియంత్రణను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తాం


ఏపీలో స్థానిక ఎన్నికల పోరు ఆసక్తికరంగా కుటుంబ రాజకీయాలు



- స్థానిక ఎన్నికల్లో కుటుంబ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి
- రక్త సంబంధీకులే పోటీపడుతున్న పరిస్థితులూ నెలకొన్నాయి
- ఒకే కుటుంబం నుంచి వేర్వేరు పదవులకు పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

అమరావతి

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కుటుంబ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈసారి కుటుంబ సభ్యులే పరస్పరం బరిలో నిలిచారు. అన్నదమ్ములు, అత్తాకోడళ్లు, తోటి కోడళ్లు ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారు. వీరంతా వేర్వేరు పార్టీల తరఫున పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఒకే కుటుంబానికి - మిగతా3లో



వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను

- బంగాళాఖాతంలో వాయుగుండం.. అతి తీవ్ర తుపానుగా మారే సూచన
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో గాలులు
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ

ఏపీని సెమీకండక్టర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం మద్దతు

-మొదటిపేజీ తరువాయి

సమావేశమై రాష్ట్ర ప్రగతికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను ఆయన ముందుంచారు. ఈ భేటీలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. ఒకటి, ఆంధ్రప్రదేశ్‌ను సెమీకండక్టర్ డిజైన్, తయారీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడం. రెండోది, రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ఈ రెండు అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. సెమీకండక్టర్ రంగంలో పరిశోధన, అభివృద్ధి (=డణ), నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపునకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ద్వారా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. అలాగే, కృత్రిమ మేధ అభివృద్ధి, ఏఐ మౌలిక సదుపాయాల కల్పనలో నూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

పట్టాలెక్కనున్న రైల్వే ప్రాజెక్టులు

రైల్వే రంగంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లను, అవసరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రికి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లకు (ణూ=) ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని 9 పోర్టుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన రైల్వే కనెక్టివిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పోర్టుల ద్వారా ఎగుమతులు, దిగుమతులు పెరిగి పారిశ్రామికాభివృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు భారీ ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ బైపాస్ లైన్ నిర్మాణానికి రూ.3,197 కోట్లు, కొవ్వూరు--భద్రాచలం రైల్వే ప్రాజెక్టుకు రూ.2,860 కోట్లు, ఒంగోలు--దొనకొండ రైల్వే ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లు, అనకాపల్లి--కొత్తవలస బైపాస్ ప్రాజెక్టుకు రూ.2,190 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు కొత్త వంతెనల నిర్మాణం ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అమరావతి--విశాఖపట్నం మధ్య హైస్పీడ్ రైలు



కారిడార్ ఏర్పాటు చేయాలని, అలాగే విజయవాడ--ఇటార్సీ, ఖరగ్‌పూర్--విజయవాడ రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచేలా నాలుగు లైన్ల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించారు. అమరావతి, విశాఖపట్నంలో భారీ కోచింగ్ టెర్మినళ్ల ఏర్పాటుకు, రైల్వే పీఎస్‌యూ కార్యాలయాలను అమరావతిలో నెలకొల్పే అంశంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

విశాఖ వాసులకు శుభవార్త.. కొత్త రైళ్లకు పచ్చజెండా

ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే దిశగా ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే స్పందించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు స్లీపర్ సౌకర్యంతో కూడిన వందే భారత్ రైలును నడిపేందుకు ఆయన అంగీకారం తెలిపారు. దీనితో పాటు, విశాఖపట్నం--తిరుపతి మధ్య పగటిపూట సీటింగ్ సౌకర్యంతో మరో ప్రత్యేక రైలును ప్రవేశపెట్టేందుకు కూడా సమ్మతించారు. కొత్తగా నిర్మించిన కనిగిరి--విజయవాడ రైల్వే మార్గంలో ప్రయాణికుల రైలు సేవలను వెంటనే ప్రారంభించాలని సీఎం కోరారు. ముఖ్యమంత్రి వెంట ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా సాగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ రాత్రి ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి విజయ్ బిష్ణోయ్ ఇంట జరిగే పెళ్లి వేడుకలో చంద్రబాబు పాల్గొననున్నారు. చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలోనే బస చేసి, ఆదివారం ఉదయం విజయవాడకు తిరిగి రానున్నారు. వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ రాత్రి ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి విజయ్ బిష్ణోయ్ ఇంట జరిగే పెళ్లి వేడుకలో చంద్రబాబు పాల్గొననున్నారు. చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలోనే బస చేసి, ఆదివారం ఉదయం విజయవాడకు తిరిగి

భారత్ విస్తార్ యాప్

రైతులకు సాగులో ఏఐ సాయం

ప్రకృతి వైపరీత్యాల కారణంగా విపత్తులు ఏర్పడి పంట సాగు సమయంలో చీడపీడలతో కర్షకులు ప్రతి ఏటా నష్టాల పాలవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటూ సేద్యం లాభసాటిగా మార్చేందుకు శ్రీకారం చుట్టింది. కృత్రిమ మేధతో సాగుకు సాంకేతిక సాయం అందిస్తోంది. దీని కోసం భారత్ విస్తార్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా విత్తనశుద్ధి, సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు, పంట ఉత్పత్తులకు మార్కెటింగ్, మద్దతు ధరలు మొదలైన అన్ని రకాల సేవలు పొందవచ్చు.

పంటల సాగులో మెలకువలు

రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏఐ భారత్ విస్తార్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకొని పంటల సాగులో మెలకువలు నేర్చుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. రైతన్నలు పొలంలో నిలబడి పంటకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల చిత్రం తీసి పంపిస్తే, వెంటనే ఆ సమస్య ఏంటి, ఏ మందు ఎంత మోతాదులో వాడాలి వంటి తదితర వివరాలు క్షణాల్లో చూపిస్తోంది. సాగు చేయాల్సిన పంట వివరాలు నమోదు చేస్తే మేలైన విత్తనాలు ఎక్కడ లభ్యమవుతాయో యాప్ తెలియజేస్తుంది. ఏ పంటైనా దిగుబడి చేతికందిన తర్వాత ఏ మార్కెట్‌లో విక్రయిస్తే లాభాలు వస్తాయో సూచిస్తోంది.

అన్ని ప్రాంతీయ భాషల్లో

ఏ కాలంలో ఏ పంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులను అంచనా వేసి నిర్ణయిస్తోంది. ప్రకృతి విపత్తులు, ఈదురు



గాలులు, భారీ వర్షాలు, వరదలు, వడగండ్ల నుంచి పంటను రక్షించుకునే పద్ధతులను వివరిస్తోంది. కేంద్ర సర్కారు తీసుకొచ్చిన భారత్ విస్తార్ యాప్ అన్ని ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కర్షకులకు కలిసొచ్చే అంశం. చరవాణులు వాడే రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే ఎన్నో ఉపయోగాలున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారు యాప్‌ను వినియోగించుకోవాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు కోరుతున్నారు.

దసరా రికార్డులు...
18 లక్షల దర్శనాలు.. 36 లక్షల లడ్డూలు


విజయవాడ : విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం భారీగా భక్తులు తరలివచ్చారు. లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డును నమోదు చేశాయి. దుర్గమ్మ దర్శనార్థం వచ్చిన లక్షల మంది భక్తులకు ఎటువంటి కొరత రాకుండా దేవాదాయ శాఖ కమిషనర్ పర్యవేక్షణతో దేవస్థానం పకడ్బందీ ప్రణాళికతో లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచింది. ఉత్సవాలు ప్రారంభమైన అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 21 దసరా మరుసటి రోజువరకూ భక్తుల రద్దీ ఇలా ఉందిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10 రోజులలో మొత్తం 15,05,359 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోగా.. అక్టోబర్ 21 రాత్రి 7 గంటల సమయానికి సుమారు 1,55,000 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 11 రోజుల్లో కనకదుర్గమ్మను దర్శించుకున్న భక్తుల సంఖ్య 18,60,359 కి చేరింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లలో పటిష్టమైన ఏర్పాట్లు, మంచినీరు, ప్రసాదం పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. భక్తులు దేవస్థాన నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా దర్శనాలు పూర్తి చేసుకుంటున్నారు. ఈ ఏడాది ?దసరా శరన్నవరాత్రి



మహోత్సవాల్లో లడ్డూ ప్రసాదం విక్రయాల్లో సరికొత్త రికార్డు...?10 రోజుల్లో రికార్డు స్థాయిలో 30,69,048 లడ్డూల విక్రయం జరిగింది. ఈ సంఖ్య గతేడాది కన్నా 7.49 లక్షలు అధికం. ఇక ?12వ రోజైన సాయంత్రం 6:00 గంటల వరకు 5,08,676 లడ్డూలు విక్రయం జరిగింది. ఇప్పటివరకూ విక్రయించిన లడ్డూల సంఖ్య 35,77,724. ?భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి కొరత లేకుండా నిరంతరాయంగా లడ్డూ ప్రసాదం అందిస్తున్నారు దేవస్థానం అధికారులు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి



దీని ప్రభావంతో రానున్న మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. “తుపాను ప్రభావంతో తీరప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అందువల్ల మత్స్యకారులు వేటకు సముద్రంలోకి వెళ్లకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వెళ్లిన వారిని వెనక్కి రప్పించే ఏర్పాట్లు చేయాలి” అని ఆదేశించారు. తుపాను ప్రభావితమయ్యే జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సహాయం, సమాచారం అందించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో భయాందోళనలు తొలగించాలని, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

అంజలి పెళ్లికి మరో వేదిక చూసుకోగలవు

మేనకోడలు అంజలి పెళ్లి విషయంలో జరుగుతున్న వివాదంలో, తన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు సోదరుడు, వైఎస్సార్సీపీ అధినేత జగన్ ప్రత్యేక లేఖ రాశారు.



ఈ మేరకు ఈనెల 9న రాసిన లేఖను వైఎస్సార్సీపీ తాజాగా విడుదల చేసింది. షర్మిల కుమార్తె అంజలి వివాహ వేడుకను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూనే, బెంగళూరులో నివాసంలో వేడుక నిర్వహణపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వివాహానికి తన ఇల్లు ఎందుకు వద్దంటున్నానో దానిపై కారణాలను లేఖలో వివరించారు.

తనకున్న భద్రత, వ్యక్తిగత గోప్యత అంశాలను లేఖలో వైఎస్ జగన్ సుదీర్ఘంగా ప్రస్తావించారు. గత ఏడేళ్ల కాలంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఎన్ని పరిణామాలు చోటుచేసుకున్నా అంజలి జీవితాంతం ప్రేమతో, సంతోషంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నానని లేఖ ప్రారంభించారు. తాను నివసిస్తున్న బెంగళూరు నివాసంలోనే వివాహ వేడుకను జరిపించాలన్న షర్మిల నిర్ణయాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈ నివాసంలో పెండ్లి జరిపించడం వల్ల తన వ్యక్తిగత గోప్యతతో పాటు అత్యంత కీలకమైన భద్రత సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలువురి ద్వారా ముందే సమాచారం పంపినప్పటికీ, అదే వేదికపై నిర్వహించాలని పట్టుబట్టడం తనకు తీవ్ర బాధ కలిగించిందని లేఖలో పేర్కొన్నారు.

ఫొటోలు, వీడియోలు బయటకు వచ్చి

పెళ్లి లాంటి పెద్ద వేడుకలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్, కేటరింగ్, డెకరేషన్ సిబ్బంది, ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లతో పాటు వందల మంది తెలియని అతిథులు ఇళ్లలోకి వస్తుంటారని జగన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో నివాస ప్రాంగణానికి సంబంధించిన అంతర్గత దృశ్యాలు, చుట్టుపక్కల ప్రాంతాల ఫొటోలు, వీడియోలు బయటకు వచ్చి సోషల్ మీడియాలో ప్రచారంలోకి రావడం భద్రతకు పెద్ద ముప్పుగా మారుతుందన్నారు. తన పిల్లల పెళ్లయినా ఇదే నిర్ణయం తీసుకునేవాడినని జగన్ చెప్పారు. బెంగళూరు నివాసానికి బదులుగా వివాహ వేడుకల కోసం వేరే కన్వెన్షన్ సెంటర్ లేదా డెస్టినేషన్ వెడ్డింగ్ వేదికను ఎంచుకోవాలని సూచించారు. గతంలో షర్మిల కుమారుడు రాజా వివాహానికి చేసినట్లే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని లేదా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ నివాసాన్ని పెళ్లి వేడుకకు నిరభ్యంతరంగా ఉపయోగించుకోవచ్చని జగన్ లేఖలో స్పష్టం చేశారు.

ఏపీలో స్థానిక ఎన్నికల పోరు
ఆసక్తికరంగా కుటుంబ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

చెందిన నలుగురు నామినేషన్లు వేయడం చర్చనీయాంశంగా మారింది.

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలోని పడమటికోన ఎంపీటీసీ స్థానం నుంచి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తల్లి సుశీలమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అదే స్థానానికి శుక్రవారం నాడు మండిపల్లి సతీమణి హరితమ్మ నామపత్రాలు సమర్పించారు.



మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం తరఫున జడ్పీటీసీ అభ్యర్థిత్వానికి నామినేషన్ వేయగా వరుసకు సోదరుడైన పి.దేవనాథరెడ్డి వైఎస్సార్సీపీ నుంచి నామినేషన్ వేశారు. పరిశీలన, ఉపసంహరణ తరవాత ఎవరెవరు పోటీలో ఉంటారనే విషయమై నియోజకవర్గంలో ఉత్కంఠ రేపుతోంది. సుశీలమ్మ, హరితమ్మల్లో ఎవరు బరిలో నిలిచినా వారే చిన్నమండెం ఎంపీపీ అభ్యర్థిగా ఉంటారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

నంద్యాల జిల్లా మిడుతూరు మండలంలోని నాగలూటి ఎంపీటీసీ స్థానానికి ఒకే కుటుంబం నుంచి అత్తాకోడళ్లు పోటీ చేస్తున్నారు. వైఎస్సార్సీపీ తరఫున అత్త బిపాషా పోటీ పడుతుండగా అదే స్థానానికి మరిది కోడలైన షాహీన్ తెలుగుదేశం తరఫున పోటీ పడుతున్నారు. షాహీన్ గురువారం నామినేషన్ వేయగా, అత్త బిపాషా శుక్రవారం నామపత్రాలు దాఖలు చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో కంచిలి మండలంలో తెలుగుదేశం తరఫున రెండు ఎంపీటీసీ స్థానాలకు భార్యాభర్తలు పోటీచేస్తున్నారు. కొక్కిలిపుట్టుగ ప్రాదేశికానికి మాదిన రామారావు, శ్రీరాంపురం స్థానానికి మాదిన విమల శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమదాలవలస మండలంలో కలివరం ఎంపీటీసీ స్థానానికి తోటి కోడళ్లు బరిలో నిలిచారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పెద్దన్నయ్య తమ్మినేని విజయవర్ధన్‌రావు భార్య శారద వైఎస్సార్సీపీ తరఫున ఎంపీటీసీ స్థానానికి నామపత్రాలు సమర్పించారు. రెండో అన్నయ్య తమ్మినేని శ్యామలరావు భార్య, మాజీ ఎంపీపీ భారతి తెలుగుదేశం నుంచి బరిలో నిలిచారు. వీరి కుమార్తె తమ్మినేని సుజాత ఆమదాలవలస జడ్పీటీసీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రామారావు, శ్రీరాంపురం స్థానానికి మాదిన విమల శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమదాలవలస మండలంలో కలివరం ఎంపీటీసీ స్థానానికి తోటి కోడళ్లు బరిలో నిలిచారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పెద్దన్నయ్య తమ్మినేని విజయవర్ధన్‌రావు భార్య శారద వైఎస్సార్సీపీ తరఫున ఎంపీటీసీ స్థానానికి నామపత్రాలు సమర్పించారు. రెండో అన్నయ్య తమ్మినేని శ్యామలరావు భార్య, మాజీ ఎంపీపీ భారతి తెలుగుదేశం నుంచి బరిలో నిలిచారు. వీరి కుమార్తె తమ్మినేని సుజాత ఆమదాలవలస జడ్పీటీసీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

-పులివెందులలో టీడీపీ 'చెప్పాం.. చేస్తున్నాం'
-ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం
-ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మారెడ్డి లత రెడ్డిలి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24

పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార కార్యక్రమ పోస్టర్‌ను పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ ఆవిష్కరించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనే సందేశాన్ని ఈ పోస్టర్ ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని కూటమి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తూ సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ం



కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

-పులివెందులలో కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం
-మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డిలి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24

కూటమి అభ్యర్థులకు పులివెందుల ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని, ఇంటింటా ప్రచార కార్యక్రమాలలో మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి వార్డు ప్రజలు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. శనివారం,పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి మహిళా





అభ్యర్థులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థి 'అమ్ములు'ను భారీ మెజారిటీతో గెలిపించండి

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపు
పుత్తూరు కదిలించే వార్త 24 అక్టోబర్

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా పుత్తూరు మున్సిపాలిటీ కూటమి చైర్మన్ అభ్యర్థి అమ్ములు విజయాన్ని కాంక్షిస్తూ పుత్తూరు పట్టణంలో శనివారం జోరుగా ఎన్నికల ప్రచారం సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొని, కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవ కోసం, పుత్తూరు పట్టణ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే గుణమున్న అమ్ములును స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందని ఆయన కొనియాడారు. పుత్తూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కూటమి అభ్యర్థిని గెలిపించి, ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీతో పాటు తెలుగుదేశం పార్టీ టిడిపి చిత్తూరు



జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, పుత్తూరు కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో జనసేన, బిజెపి, టిడిపి కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కూటమి అభ్యర్థి అమ్ములుకు పట్టణ ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్త

-వైసిపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి
-భాకరాపురంలో వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురం నరసారెడ్డి పెట్రోల్ బంక్ పక్క వీధి,ఆటోనగర్ వెనుక ప్రాంతాల్లో శనివారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి ఖలందర్ తరపున వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని,ఈ వార్డులో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు,సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజా





సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తమ అభ్యర్థి ఖలందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. అభ్యర్థి ఖలందర్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,మహిళలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ం

చదువుతో పాటు క్రీడారంగంలో రాణించడం గర్వకారణం,

-రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు నంద్యాల లోహిత ఎంపిక
సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 24:

సింహాద్రిపురం మండలం హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని నంద్యాల లోహిత రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల కడపలో నిర్వహించిన జిల్లా స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్-14 అథ్లెటిక్స్ పోటీలలో లోహిత పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. షాట్‌పుట్ విభాగంలో అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) కృష్ణవేణమ్మ, వ్యాయామ ఉపాధ్యాయురాలు (పీఈటీ) సుమలత శనివారం సంయుక్తంగా వెల్లడించారు.?ఈ సందర్భంగా హెచ్ఎం కృష్ణవేణమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోనూ విశేషంగా రాణిస్తుండటం గర్వకారణమని కొనియాడారు.విద్యార్థిని లోహిత క్రమం తప్పకుండా సాధన చేస్తూ,పీఈటీ సుమలత శిక్షణలో క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకుని ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు.త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ లోహిత రాణించి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.?రాష్ట్ర స్థాయికి ఎంపికైన లోహితను పాఠశాల ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థినులు,గ్రామ పెద్దలు మరియు విద్యా కమిటీ సభ్యులు ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు



26వ వార్డులో జనసేన అభ్యర్థి డిష్ రాజు రెండవ రోజు ఎన్నికల ప్రచారం

కదిలించే వార్త, ధర్మవరం, అక్టోబర్ 24:

ధర్మవరం పట్టణంలోని 26వ వార్డు యాదవ స్టేట్‌లో జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి డిష్ రాజు రెండవ రోజు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడి, వార్డులోని సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ప్రజల అవసరాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే



ఎన్నికల్లో జనసేన పార్టీ ఎన్నికల గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని డిష్ రాజు ఓటర్లను కోరారు. పార్టీ నాయకులు,



కార్యకర్తలు ఆయనతో కలిసి ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుధాకర్, కాటమయ్య, ఫణి కుమార్, హిమాం సాబ్, రామ్ తుల్లా, నాగరాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-295



యంత్రజాలప్రయోగేషు వివేకో రక్షకో భవేత్,
సత్యాసత్యవివేకేన సమాచారో విశుద్ధ్యతే॥
తాత్పర్యం. నేటి డిజిటల్ ప్రపంచంలో సమాచారం క్షణాల్లో మన ముందుకు వస్తుంది.కానీ కనిపించిన ప్రతి విషయమూ నిజమని నమ్మడం ప్రమాదకరం. ఒక వార్తను ఇతరులకు పంపించే ముందు దాని మూలాన్ని విశ్వసనీయతను' పరిశీలించాలి. ఆకర్షణీయమైన శీర్షికలకూ, నిర్ధారణలేని సందేశాలకూ మన ఆలోచనలను బానిసలుగా మార్చకూడదు. వ్యక్తిగత వివరాలను పంచుకునేటప్పుడు కూడా అప్రమత్తంగా ఉండాలి. సాంకేతికతను ఉపయోగించడం మాత్రమే ఆధునికత కాదు;దాన్ని బాధ్యతతో, విచక్షణతో వినియోగించడమే నిజమైన విజ్ఞత.డిజిటల్ ప్రపంచంలో మన వివేకమే మనకు రక్షణ కవచం.

కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

స్థానిక ఎన్నికల్లో 100% శాతం గెలుపే లక్ష్యం

-కూటమి' ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ముఖ్యం
-అభివృద్ధి అంటే టిడిపి -టిడిపి అంటేనే ప్రజా పరిపాలన
-19వ వార్డులో విస్తృత ప్రచారంలో టిడిపి నాయకులు
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24



ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలతో పాటు ప్రతి పట్టణంలోని గ్రామంలోనూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా టీడీపీ, పనిచేస్తుందని టిడిపి సీనియర్ నాయకుడు తుగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.
శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, తుగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని 19 వ వార్డులో పర్యటిస్తూ, వార్డు ప్రజలతో ముఖాముఖిగా కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థికి తమ విలువైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజల అభ్యర్థిస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు తీరు, మౌలిక వసతుల కల్పన, మరియు 'సూపర్ సిక్స్' పథకాల పురోగతిని ఇంటింటికీ తిరుగుతూ వివరిస్తూ,ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు.



అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గత ప్రభుత్వంలో ఆస్తవస్తంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తామని, పట్టణంలో ప్రతి వార్డులో ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ కల్పిస్తూ, తన సతీమణి గీతా కుమారి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా, కౌన్సిలర్ అభ్యర్థులను ఒకసారి అవకాశం ఇచ్చి ఆదరించాలని వార్డు ప్రజలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామ్, అక్రమ్, ఫయాజ్, వల్లెపు శివ, చిన్న, బాబా, భాష ,రియాజ్, ఆటో సురేష్, అజిజ్, మ్యూజిబి, ఆసిఫ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం-వైసీపీ అభ్యర్థుల విజయానికి నాంది

-వై.ఎస్. ప్రమీలమ్మ, వై.ఎస్.శిల్పారెడ్డి విస్తృత పర్యటన





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24
పులివెందుల మున్సిపాలిటీ ప్రజల ఆశీర్వాదం వైసిపి అభ్యర్థుల విజయానికి నాంది అని, వైయస్ ప్రవీణ్ అమ్మ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 13వ మరియు 14వ వార్డులలో, పార్టీ ముఖ్య నాయకురాళ్లు వై.ఎస్. ప్రమీలమ్మ,వై.ఎస్. శిల్పారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.వార్డుల్లోని వీధివీధినా పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విస్తృతంగా అభ్యర్థించారు.?ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు ప్రచారంలో భాగంగా 13,14వ వార్డులకు చేరుకున్న వై.ఎస్.ప్రమీలమ్మ,వై.ఎస్. శిల్పారెడ్డిలకు స్థానిక మహిళలు, యువకులు,పార్టీ కార్యకర్తలు హారతులు పట్టి,పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.ప్రచార ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తల నినాదాలతో వార్డుల పరిసరాలు మార్మోగాయి.వై.ఎస్.ప్రమీలమ్మ,శిల్పారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల సమగ్ర అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.స్థానిక వార్డుల్లో మౌలిక వసతుల కల్పన,తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్య మెరుగుదలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.?పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థినితో పాటు 13,14వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.వార్డుల అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు,వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌ఛార్జ్‌లు,మహిళా విభాగం ప్రతినిధులు,యువజన విభాగం నాయకులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామికి విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 24



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల నిద్ద స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన శనివారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

పోలియోకు టీకా-ప్రతి చిన్నారికి రక్షణ;

-పోలియో రహిత సమాజమే మన లక్ష్యం!"

-ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో పోలియోపై అవగాహన కార్యక్రమం.



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ ఆధ్వర్యంలో డాక్టర్ బి శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థులలో పోలియోపై అవగాహన కల్పించి విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగినది వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు శ్రీనిత ఈ కార్యక్రమంలో పోలియో వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ చర్యలు, టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు.పోలియో ఒక వైరస్ ద్వారా వ్యాపించే అంటువ్యాధి. ఇది ముఖ్యంగా చిన్నపిల్లల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత వైకల్యానికి కారణమవుతుంది. పోలియోను నివారించడానికి టీకాలు అత్యంత ముఖ్యమైనవి. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం పోలియో టీకాలు వేయించాలి. ఈ ఏడాది ప్రపంచ పోలియో దినోత్సవం అక్టోబర్ 24న నిర్వహిస్తున్నారు. 2026 థీమ్‌గా "ూఅవ ఌఎ, శీఅవ టశీఎబం: ఱుఅఅఅస్త్ర ఱూశీశ్రీఅశీ టశీతీ స్త్రశీశీఎ" ఈ సందర్భంగా పోలియో నిర్మూలనకు కృషి చేస్తున్న వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకుల సేవలను అభినందించారు. భారతదేశం 2014లో పోలియో రహిత దేశంగా ధృవీకరణ పొందినప్పటికీ, పిల్లలందరికీ టీకాలు అందించడం, వ్యాధి పర్యవేక్షణ కొనసాగించడం అవసరమని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. పోలియోకు టీకా -- ప్రతి చిన్నారికి రక్షణ; పోలియో రహిత సమాజమే మన లక్ష్యం!" ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినిలు పాల్గొన్నారు.


ఫీడర్లలో అత్యవసర లైన్ మరమ్మత్తులు

-విద్యుత్ సరఫరా లో మార్పులు

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 24

వేంపల్లి విద్యుత్ సబ్-డివిజన్ పరిధిలోని వలు ప్రాంతాలలో ఫీడర్లలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో మార్పులను రైతాంగం గమనించగలరని వేంపల్లి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రకటించింది. వివరాలలోకి వెళితే వేంపల్లి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ పరిధిలో కొత్తచెరువు సబ్ స్టేషన్, పెర్నపాడు మరియు గొల్లలగూడూరు ఫీడర్లలో అత్యవసర లైన్ మరమ్మతు పనుల కారణంగా ఆదివారం వేముల కొత్తపల్లి, పెర్నపాడు, గొల్లలగూడూరు మరియు పెద్దజూటూరు సబ్‌స్టేషన్ల వరిధిలోని వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేయడం జరిగిందని కావున వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు ఈ మార్పును గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

భక్తి భావంతో కొనసాగుతున్న చాతుర్మాస వ్రత దీక్ష



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 24

లింగాల మండలం వెలిదండ్ల దేవరకోన హరి హరక్షేత్రంలో భక్తి భావంతో చాతుర్మాస వ్రత దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా 88 వ రోజు కొనసాగుతున్న చాతుర్మాస వ్రత దీక్షలో భాగంగా ప్రస్తుతం వాల్మిక రామాయణంలో రావణుడు శ్రీరామునికి యుద్ధకాండ పఠనం కొనసాగుతోందని నవంబర్ 24 కార్తీక పౌర్ణమి రోజు వ్రత దీక్ష ముగియనున్నదని వెలిదండ్ల హరిహర క్షేత్ర భాగవత భక్త సమాజం నిర్వహన లో పరిసర గ్రామాల దాతల సహకారం లతో విజయవంతంగా కొనసాగుతుందని తెలియజేశారు.

మురారి చింతలలో మేఘ మధనం కార్యక్రమాలు

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 24

లింగాల మండలం మురారిచింతల గుట్టపై శనివారం ఉదయం వరుణుడి కోసం మేఘమధనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పెద్దకూడాల రమణారెడ్డి ఆధ్వర్యంలో మురారిచింతల గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కార్యక్రమాలు కొనసాగగా కిలో అవు నెయ్యి, కిలో పచ్చకర్పూరంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వీటి ఫలితాల కారణంగా ఆకాశం మేఘామృతమై వర్షం కురిసే అవకాశం అధికంగా కలదని నిర్వాహకులు పేర్కొన్నారు.

పెరోల్లపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభం





-కూటమి అభ్యర్థి చిలకం మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

కదిలించే వార్త, పుట్టపర్తి: అక్టోబర్ 24

పుట్టపర్తి జెడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పోటీ చేస్తున్న సందర్భంగా, ఆయన తన సతీమణి శ్రీమతి చిలకం ఛాయాదేవితో కలిసి చెర్లోపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలను కలుసుకుని, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుకు ఓటు వేసి చిలకం మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా చెర్లోపల్లి గ్రామానికి చెందిన 105 ఏళ్ల పైబడిన చెన్నారెడ్డిని చిలకం మధుసూదన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఆయనతో కొద్దిసేపు ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, బీజేపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు దేవానంద్ రెడ్డి, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ వూల శివప్రసాద్, బుక్కపట్నం మండల అధ్యక్షుడు అల్లాడి జయరాం, ఓడీసీ మండల అధ్యక్షుడు మేకల ఈశ్వర్, పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు తోట్ల గంగాధర్, మీనా గణేష్‌తో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 45వ డివిజన్ టిడిపి పార్టీలోకి చేరారు

తిరుపతి కదిలించే వార్త 24 అక్టోబర్



తిరుపతిలో 45వ డివిజన్ కూటమి నాయకులు ఈరోజు తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాసులు. 45వ వార్డు అభ్యర్థి ఎం విజయ లక్ష్మి. తిరుపతి అశోక్ నగర్ లో తెలుగుదేశం అభ్యర్థి జేబీ శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు 45వ డివిజన్ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు తిరుపతి ఇంచార్జ్ జేబీ శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. సుబ్రమణ్యం రెడ్డి .నూరి. శ్రీనివాసులు. అనిత. సుగుణ. విజయలక్ష్మి. రాణి. కార్యకర్తలు సుమారు 100 మంది పార్టీలో చేరారు. అశోక్ నగర్ లో ప్రచారం నిర్వహించారు టిడిపి నాయకుడు మన్యం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రచారంలో ప్రతి ఒక్కరికి సమస్యలు తెలుసుకుని చూపిస్తామని తెలియజేశారు డివిజన్ లో కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు కూటమి నాయకులు కస్టర్ . ముని శంకర్ . యువరాజు. మన్యం మోహన్ రాజ్. నూరి. లక్ష్మీనారాయణ. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్నికలు విధులపై మైక్రో అబ్జర్వర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 24 అక్టోబర్



తిరుపతిలో నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలు--2026ను పురస్కరించుకుని మైక్రో అబ్జర్వర్లకు తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియం నందు శనివారం జరిగిన ప్రత్యేక శిక్షణ తరగతులకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణలతో కలసి ఎన్నికల అబ్జర్వర్ ఎం. వరప్రసాద్ ఎన్నికల విధులు, బాధ్యతలు, పోలింగ్ ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలపై సవివరంగా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.

-శిక్షణలో వివరించిన ముఖ్యాంశాలు

1.పోలింగ్ ఏజెంట్ల నియమాలు. పోలింగ్ కేంద్రంలో ఒకే అభ్యర్థికి చెందిన ఒకరి కంటే ఎక్కువ మంది ఏజెంట్లు ఒకేసారి ఉండకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ల ప్రవర్తనను నిశితంగా పరిశీలించాలని సూచించారు. 2 బ్యాలెట్ బాక్సుల సిద్ధం ప్రక్రియ: పోలింగ్ ప్రారంభానికి ముందు ప్రిసైడింగ్ అధికారి బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని పోలింగ్ ఏజెంట్లకు చూపించిన అనంతరం నిబంధనల ప్రకారం సీల్ చేయాలని వివరించారు. 3 సీరియల్ నంబర్ల నమోదు: బ్యాలెట్ బాక్సులు, గ్రీన్ పేపర్ సీల్‌ల సీరియల్ నంబర్లను పోలింగ్ ఏజెంట్లు నమోదు చేసుకునేందుకు నిబంధనల మేరకు అవకాశం కల్పించాలని తెలిపారు 4 ఓటరు జాబితా పరిశీలన: మార్క్ చేసిన ఓటరు జాబితా ప్రతిని అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లకు నిబంధనల ప్రకారం చూపించే విధానంపై అవగాహన కల్పించారు

5 భద్రతా నిబంధనలు: చెల్లుబాటు అయ్యే ప్రవేశ అనుమతి పత్రం (ఎంట్రీ పాస్) లేని అనధికార వ్యక్తులను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పోలింగ్ కేంద్రాల్లో క్రమశిక్షణ, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తూ, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల నిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 26, 27 తేదీల్లో భారత ఉపరాష్ట్రపతి గౌరవ.శ్రీ సి.పి. రాధాకృష్ణన్.తిరుపతి, తిరుమల పర్యటన.

-ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు.

-పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి -- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కదిలించే వార్త 24 అక్టోబర్



తిరుపతిలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ నెల 26, 27 తేదీల్లో తిరుపతి, తిరుమల ప్రాంతాల్లో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో నిర్వహించిన ముందస్తు భద్రతా లైజన్ (ఏఎస్ఎల్) సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ, ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులు పాల్గొని పర్యటనకు సంబంధించి భద్రత, ప్రోటోకాల్, రవాణా, వైద్య సేవలు, ఇతర మౌలిక నదుపాయాలపై సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతి వర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నివుణులైన వైద్యులను అందుబాటులో ఉంచడంతోపాటు సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు, అవసరమైన రక్త గ్రూపులు, మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్లతో అప్రమత్తంగా ఉండాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార నాణ్యతను నిబంధనల ప్రకారం తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ వాహనాల కండిషన్‌ను ముందుగానే పరిశీలించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, భద్రతా విధుల నిర్వహణలో ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భద్రతా విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పర్యటన ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం తిరుపతిలోని పద్మావతి అతిథి భవనంలో టీటీడీ సివి ఢ ఎస్ఓ శ్రీ మురళీకృష్ణ ఐపీఎస్., టీటీడీ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వారు ఉపరాష్ట్రపతి పర్యటనకు సంబంధించి తిరుచానూరు, తిరుమల ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. సంబంధిత ప్రాంతాల్లో భద్రత, రవాణా, ప్రోటోకాల్, ఇతర ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశాల్లో ఇంటెలిజెన్స్ అధికారులు మరియు పోలీస్ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

-మరియాపురం చర్చి వద్ద మేరీమాత విగ్రహానికి పూజలు చేసి ప్రచారం ప్రారంభం

కడప అక్టోబర్ 24 కదిలించే వార్త

కడప నగరంలోని 51వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి భోగి రెడ్డి స్వర్ణలత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కడప నగర మేయర్ అభ్యర్థి బండి దీప్తి రెడ్డి పాల్గొని పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. మరియాపురం చర్చి వద్ద మేరీమాత విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్ అభ్యర్థి భోగి రెడ్డి స్వర్ణలతకు, మేయర్ అభ్యర్థి బండి దీప్తి రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎన్ఈసీ సభ్యులు మానీమ బాబు, మాజీ మేయర్ పాక సురేష్ కుమార్, మాజీ కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, డివిజన్ పెద్దలు, మహిళలు, స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కూటమి గెలుపే లక్ష్యంగా ప్రచారం.. బీటెక్ రవి !

-కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం..

-పులివెందుల మున్సిపాలిటీపై కూటమి జెండా ఎగురవేయడమే ధ్యేయం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 24

పులివెందుల మున్సిపాలిటీలో కూటమి చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 28వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ఫిజియోథెరపీ సాయి కిషోర్, పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ, తూగుట్ల మధు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.వర్షం కురుస్తున్నప్పటికీ వెనక్కి తగ్గకుండా బీటెక్ రవి ,పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి ప్రజల్లోకి వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం కొనసాగించారు. ప్రకృతి ప్రతికూలించినా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయన ముందుకు సాగడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. 28వ వార్డుతో పాటు మున్సిపాలిటీ పరిధిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కూటమి నాయకులు ముందుకు సాగుతున్నారు. వర్షం కారణంగా ప్రకృతి సహకరించకపోయినా ప్రచార కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో





టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నగరి సమగ్ర నగరాభివృద్ధే కూటమి లక్ష్యం..ఎమ్మెల్యే దీగ్గుపాటి ప్రసాద్













-ఆరు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం

-అజేష్ యాదవ్, 62 మంది కార్పొరేటర్లను గెలిపించాలని విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

అనంతపురం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డివిజన్లలో పర్యటిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి లక్ష్మీదేవి తరఫున సాయినగర్ మూడవ క్రాస్‌లో, 33వ డివిజన్ అభ్యర్థి నారాయణమ్మ తరఫున అశోక్‌నగర్ ఫస్ట్ క్రాస్‌లో ప్రజలను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. 30వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి తరఫున హమాలీ కాలనీలో, 31వ డివిజన్ అభ్యర్థి బొమ్మినేని శివ తరఫున హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా 32వ డివిజన్ జనసేన అభ్యర్థి కౌసర్ తరఫున విజయనగర లా కాలేజీ వద్ద, 34వ డివిజన్ అభ్యర్థి నరిపూటి రమణ తరఫున అశోక్‌నగర్‌లో ప్రచారం చేపట్టి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అనంతపురం నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగాలంటే నగరపాలక సంస్థలో ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పాలన అవసరమని ఆయన అన్నారు. అందుకోసం అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి తరఫున పోటీ చేస్తున్న 62 మంది కార్పొరేటర్ అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థి అజేష్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో అనంతపురం నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ జగదీష్‌లను కలిసిన సాకే చంద్రశేఖర్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

అనంతపురము జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మాజీ మంత్రి శైలజానాథ్‌శింగనమల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న పరిణామాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన మాజీ మంత్రి శైలజానాథ్ అనంతపురం నగరంలోని 39వ డివిజన్‌లో ఇటీవల వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఆనంద్, శ్రీకాంత్‌లపై మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న వర్గీయులు చేసిన దాడి ఘటనను కలెక్టర్ ఆనంద్‌కు వివరించిన సాకే చంద్రశేఖర్ డివిజన్ పరిధిలోని ప్రజలను టీడీపీ నేతలు భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని తెలియజేసిన సాకే చంద్రశేఖర్ గతంలోనూ సాకే గంపన్న, ఆయన కుమారులు, అనుచరులు చేసిన దౌర్జన్యాలను కలెక్టర్‌కు వివరించిన సాకే చంద్రశేఖర్ పోలింగ్ సమయంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరిన సాకే చంద్ర ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ ఆనంద్ కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన తర్వాత జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన సాకే చంద్రశేఖర్



మాజీ మంత్రిపై దాడిని ఖండించిన – డక్కుమర్రి.

పామ్మూరు, అక్టోబర్ 24 (కదిలించే వార్త)

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, విడుదల రజనీపై దౌర్జన్యంగా చెయ్యి చేసుకొని క్రింద పడేసి ఇబ్బంది పెట్టిన మహిళా ఎస్సై ప్రియాంకని విధుల నుంచి వెంటనే తప్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డక్కుమళ్ళ రవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆగడాలు, దౌర్జన్యాలు, రోజురోజుకీ మితిమీరుతున్నాయి అని చెప్పటానికి విడుదల రజిని పై దాడితోపాటు నామినేషన్ల విషయంలో వారు చేసిన విధ్వంసమే నిదర్శనం. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను కూటమి ప్రభుత్వం తమ చెప్పు చేతల్లో పెట్టుకుని.ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ మొత్తం వారి చేతిలోకి తీసుకొని, రెడ్ బుక్కు పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వాళ్ళ ఇష్టం వచ్చినట్టు వాళ్లకిఅనుకూలంగా అన్నిటిని మలుచుకుంటూ ప్రవర్తిస్తుంటే ఎలక్షన్ కమిషన్, అధికారులు, ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కులకు భంగం కలగకుండా విధులు నిర్వహించాల్సిన పోలీస్ అధికారులు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణం చేసిన వీరు అధికారంలో ఉన్న వాళ్ళు చెప్పినట్లు విధులు నిర్వహిస్తున్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు ప్రభుత్వాన్ని పాలించే పాలకులు, మారుతూ ఉంటారనే విషయం అధికారులకు తెలిసి కూడా ఎప్పుడు ఒకే రకంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు, ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఒక్కరిని ఒక ముద్దాయి లాగానో, ఒక ఐఎస్ఐ ఏజెంట్ లాగానో ఒక క్రిమినల్ లాగానో చూస్తున్నారు. ముఖ్యంగా ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిపై క్రిమినల్ కేసులు పెట్టి ఇబ్బంది పెడతున్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అంటే గౌరవం లేకుండా, వాళ్ల ఇష్టం వచ్చినట్టు ఎంతో దౌర్జన్యం చేస్తూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రవర్తిస్తున్నారు. చిలకలూరిపేటలో జరిగిన ఘటనలో మాజీ ప్రజా ప్రతినిధి, మహిళా మంత్రి అని కూడా చూడకుండా ఆ మహిళా ఎస్ఐ ప్రియాంక ఏ రకముగా నెట్టి కింద పడేసిన తీరుని రాష్ట్ర ప్రజలందరూ చూసి ఆశ్చర్య పోతున్నారు. కిందపడిన రజినికి జరగరానిది ఏదైనా జరిగి ఉంటే, పరిస్థితి ఏమిటి అని మేము ప్రశ్నిస్తున్నాం. ఇలాంటి సంఘటనలు అనేకం జరుగుతున్నాయి అవి ప్రజలు గమనిస్తున్నారనే సంగతి పాలకులు, అధికారులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, తక్షణమే ఆ మహిళ ఎస్ఐని విధుల నుంచి తప్పించాలని, చట్టం ఎవరికి చుట్టం కాదు కాబట్టి తప్పు ఎవరు చేసినా తప్పే కాబట్టి అక్రమ ఆ సన్నివేశంలో అంత బలంగా మాన్ హ్యాండ్లింగ్ చేసిన ఆమె పైన చట్టరీత్యా, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఎస్సైని విధుల నుంచి తప్పించకపోతే ఉన్నత న్యాయస్థానం మెట్ల ఎక్కాల్సిన పరిస్థితి ఉంటుందని గుర్తు చేస్తూన్నాము. రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన మాజీ ప్రజా ప్రతినిధులుకే ఇలాంటి వరిస్థితి ఉంటే మరి సామాన్యులు పరిస్థితి ఏమిటి. కూటమి ప్రభుత్వ ఆగడాలు రోజురోజుకీ మితిమీరు తున్నాయి అని చెప్పటానికి ఎటువంటి సందేహం లేదు. స్థానిక సంస్థ ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న హక్కులకు భంగం కలగకుండా విధులు నిర్వహించాల్సిన పోలీస్ అధికారులు ఆలోచించు కోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డక్కుమళ్ల రవి కుమార్ డిమాండ్ చేశారు.



మా కుమార్తె వివాహ వేడుకలకు తప్పనిసరిగా రండి

-మాజీ సీఎం జగన్‌కు వివాహ పత్రిక అందజేసిన మాజీ చైర్మన్ , వరప్రసాద్



పులివెందుల అర్బన్, కదిలించే వార్త అక్టోబర్ 24

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఆయన సతీమణి వల్లెపు దేవి మర్యాదపూర్వకంగా కలిసి నవంబర్ 20న జరగనున్న తమ కుమార్తె జాహ్నవి, హర్షిత్ తేజ్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ జగన్ నివాసంలో వివాహ పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వివాహానికి తప్పకుండా హాజరవుతానని జగన్ తెలిపినట్లు వరప్రసాద్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఏనుగు మృతి పట్ల ఉప ముఖ్యమంత్రివర్యుల విచారం

-ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశం

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 24 అక్టోబర్

చిత్తూరు జిల్లా గుబ్బలవారిపల్లి సమీపంలో విద్యుత్ షాక్‌తో మగ ఏనుగు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విచారం వ్యక్తం చేశారు. వన్యప్రాణి సంచారం ఉన్న ప్రాంతాల్లో కరెంటు వైర్లు ఏర్పాటుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా వైర్లు వేసి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాల్లో, పంటల సంరక్షణ ముసుగులో అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అక్రమంగా విద్యుత్ ఫెన్సింగ్‌లు లాంటివి ఏర్పాటు చేస్తే, అలాంటి వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

తిరుపతి అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో సాధ్యం విస్తృతంగా ప్రచారం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 అక్టోబర్



తిరుపతి అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో సాధ్యమైందని, రాబోయే రోజుల్లో తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారుతాయని తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా శనివారం 38, 39, 45 డివిజన్లలో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ... డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే రోజుల్లో మేయర్ గా నాతో పాటు 66 డివిజన్లలో కూటమి కార్పొరేటర్లు వాటన్నింటినీ పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, పార్లమెంట్ అధ్యక్షురాలు వనబాక లక్ష్మి, బీజేపీ అజయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ దంపూరి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థులు 38 వరలక్ష్మి, 39 పింక్ జైన్, 45 మన్యం విజయలక్ష్మి, నాయకులు రుద్రకోటి సదాశివం, సింగం శెట్టి సుబ్బరామయ్య, మన్యం శ్రీనివాసులు, ఆముదాల తులసీ, ఆర్మాట్ కృష్ణ ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 అక్టోబర్

తిరుపతి రూరల్ రేణిగుంట, జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఞ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ని డబ్యూ ని గోదామును శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎన్నికల సెల్ సూపరింటెండెంట భాగ్యలక్ష్మి, పవన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో జోరుగా కూటమి ప్రచారం..

కడప అక్టోబర్ 24 కదిలించే వార్త



కడప నగరం 55వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి డివిజన్ ఇంచార్జ్ యూనస్, చల్ల రాజశేఖర్, బండి ప్రభాకర్,ఒకడప నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి మేయర్ అభ్యర్థి శ్రీమతి మట్లి సువర్ణ గెలుపును కాంక్షిస్తూ టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి 55వ డివిజన్‌లో ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నభికోట శివాలయం సమీపంలోని కుమ్మర వీధి నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన వారు, ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెల్ఫేర్ కాలనీ ఫోర్ రోడ్స్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కడప నగర సమగ్రాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛమైన పరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నగర రూపురేఖలు మారేలా, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కూటమి మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణ కి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నందిపల్లి నందీశ్వర ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

-ప్రతిరోజూ అభిషేకాలు.. నాలుగు సోమవారాల్లో ప్రత్యేక రుద్రాభిషేకాలు

వేంపల్లె అక్టోబర్ 24(కదిలించే వార్త):

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత నందీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ 10, 2026 నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయంలో ప్రతిరోజూ స్వామివారికి అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.కార్తీక మాసంలో వరమశివునికి రుద్రాభిషేకం, అభిషేకం, శివారాధన చేయడం విశేష పుణ్యఫలాన్ని ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో శ్రీ పార్వతీ సమేత నందీశ్వర స్వామివారికి నిత్యం అభిషేకాలు నిర్వహించడంతోపాటు, కార్తీక మాసంలోని నాలుగు సోమవారాల్లో ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు.సోమవారాల్లో అధిక సంఖ్యలో భక్తులు అభిషేక సేవల్లో పాల్గొనే అవకాశం ఉన్నందున, సేవలో పాల్గొనదలచిన భక్తులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు పేర్లు నమోదు చేసుకున్నారని, పరిమిత అవకాశాలు మాత్రమే ఉండటంతో ఆసక్తి గల భక్తులు త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు.అభిషేక సేవల వివరాలు, పేర్ల నమోదు కోసం భక్తులు ఆయుష్ స్వామిని 91719 05605 నంబరులో సంప్రదించాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వేంపల్లి మండలంలో 38 ఎంపీటీసీ నామినేషన్లు చెల్లుబాటు

-ఫారం--6 జాబితా విడుదల.. టీడీపీ నుంచి అత్యధికంగా 24 మంది అభ్యర్థులు

వేంపల్లె అక్టోబర్ 24(కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో 2026 స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన నామినేషన్ల పరిశీలన అనంతరం చెల్లుబాటైన అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు ఫారం--6 ద్వారా విడుదల చేశారు. మొత్తం 18 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి 38 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటైనట్లు ప్రకటించారు.ఎన్నికల అధికారులు అక్టోబర్ 24, 2026 తేదీతో విడుదల చేసిన ఈ జాబితాలో అభ్యర్థుల పేర్లు, తండ్రి లేదా భర్త పేర్లు, చిరునామాలు, రాజకీయ పార్టీల వివరాలను పొందుపరిచారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటించారు.పార్టీల వారీగా పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి అత్యధికంగా 24 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) నుంచి ఆరుగురు, జనసేన పార్టీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. అదేవిధంగా ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ కూడా ఆమోదం పొందింది.మొత్తం 18 ఎంపీటీసీ స్థానాలకు 38 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కావడంతో మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పరిశీలన అనంతరం ఫారం--6 జాబితాను సంబంధిత ఎన్నికల అధికారి సంతకంతో విడుదల చేశారు.

డిగ్రీ అడ్మిషన్లకు ఆఖరి విడత రిజిస్ట్రేషన్ ప్రారంభం

-ఈ నెల 26 వరకు అవకాశం.. ఆదివారం కూడా కళాశాల పనిచేస్తుంది

వేంపల్లె అక్టోబర్ 24(కదిలించే వార్త):

వేంపల్లె స్థానిక డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రవేశాల ఫేజ్--III (ఆఖరి విడత) రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉష శ్రీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషనరేట్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 24 నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఇప్పటివరకు డిగ్రీలో ప్రవేశం పొందని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారం కూడా అడ్మిషన్ల కోసం కళాశాల పనిచేస్తుందని తెలిపారు.రిజిస్ట్రేషన్, అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం విద్యార్థులు 9491947599, 9492411181 నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.ం

టిడిపి 16వ వార్డు ఎస్.వి. నగర్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం

తిరుపతి రూరల్ కదిలించే వార్త 24 అక్టోబర్



తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 16వ వార్డు ఎస్.వి. నగర్‌లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ ప్రసాద్ జె.బి. శ్రీనివాసులు , 16వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఆర్. నాగభూషణం ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షురాలు శ్రీమతి పనబాక లక్ష్మి , యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకుడు సురేష్ పాల్గొని, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకురాలు విజయ, కే. సుబ్రమణ్యం , 16వ వార్డు టీడీపీ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు , టీడీపీ నాయకులు కరుణాకర్ చౌదరి, శ్రీను , రామచంద్ర రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎస్.వి. నగర్ ఇంటికి నిర్వహించారు కోటిమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన.

-పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో



తిరుపతి కదిలించే వార్త 22 అక్టోబర్

తిరుపతి నగరం ప్రతి శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంటోంది. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృప కటాక్షాలు నగరమంతా విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ భజన మండలి సభ్యులు ప్రతివారం నిర్వహిస్తున్న నగర సంకీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శనివారం ఉదయం బ్రహ్మముహూర్తానికే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ఉదయం ఐదు గంటలకే చేరుకుంటారు. అక్కడ శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా ప్రారంభమవుతుంది. “గోవింద... గోవింద...” అంటూ మారుమోగే నామసంకీర్తనతో తిరుపతి వీధులన్నీ భక్తి భావంతో నిండిపోతాయి. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, , మునెప్ప గారి మునినాథరెడ్డి, భాస్కరాచారి, వాసుదేవ రెడ్డి, గుండాల గోవీనాథ్,, , కృష్ణంరాజు, పురుషోత్తమ యాదవ్, వెంకటరమణ, మేకల గంగయ్య, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టవల్లి బ్రహ్మానందం, మణికంఠ వాసు, ఎల్ కృష్ణయ్య, మధు, అరుణమ్మ, జయమ్మ,, ధనమ్మ, విజయ కుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ,రేవతి, ఉమా జి, పద్మ, వై పద్మావతి, ధనమ్మ, ,, కల్పన, నాగరాజమ్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల మైదానంలో వైసీపీ మేయర్ అభ్యర్థి ప్రచారం

అనంతపురం, అక్టోబర్ 24:





నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మైదానానికి వచ్చిన ప్రజలు, పాదచారులను కలిసి వైసీపీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రచారంలో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్ల కూటమి పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతపురం నగరంలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించేలా పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. #YSRCP #YSJagan #RameshGowd #ATP#Elections #YSRCongressParty#ATPMayor#VoteForFan

ఢిల్లీలో అమిత్ షా, అశ్విని వైష్ణవ్‌లతో చంద్రబాబు భేటీ.. రైల్వే, ఐటీ రంగాల్లో కీలక హామీలు





-రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ అంశాలపై అమిత్ షా, చంద్రబాబు మధ్య చర్చ

-రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తోనూ సమావేశమైన ముఖ్యమంత్రి

-ఏపీలో రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి

-ఏపీని సెమీకండక్టర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం మద్దతు

-విశాఖ నుంచి బెంగళూరుకు వందే భారత్ స్లీపర్ రైలుకు ఆమోదం

-రాష్ట్రంలోని 9 పోర్టులకు రైల్వే కనెక్టివిటీ కల్పించేందుకు అంగీకారం

-విజయవాడ బైపాస్ సహా పలు కీలక రైల్వే ప్రాజెక్టులను ప్రతిపాదించిన సీఎం

అక్టోబర్ 24(కదిలించే వార్త):

ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో జరిపిన సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే, ఐటీ రంగాల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో జరిపిన భేటీలో పలు కీలక హామీలు, ఆమోదాలు లభించాయి. రాష్ట్ర భవిష్యత్‌కు అత్యంత కీలకమైన సెమీకండక్టర్ డిజైన్, ఏఐ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై రాష్ట్ర ప్రగతికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను ఆయన ముందుంచారు. ఈ భేటీలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. ఒకటి, ఆంధ్రప్రదేశ్‌ను సెమీకండక్టర్ డిజైన్, తయారీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడం. రెండోది, రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ఈ రెండు అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. సెమీకండక్టర్ రంగంలో పరిశోధన, అభివృద్ధి (=ఉఇ), నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపునకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ద్వారా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. అలాగే, కృత్రిమ మేధ (ూ×) అభివృద్ధి, ఏఐ మౌలిక సదుపాయాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

-పట్టాలెక్కనున్న రైల్వే ప్రాజెక్టులు

రైల్వే రంగంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లను, అవసరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రికి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లకు (ణూ=) ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని 9 పోర్టుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన రైల్వే కనెక్టివిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పోర్టుల ద్వారా ఎగుమతులు, దిగుమతులు పెరిగి పారిశ్రామికాభివృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు భారీ ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ బైపాస్ లైన్ నిర్మాణానికి రూ.3,197 కోట్లు, కొవ్వూరు--భద్రాచలం రైల్వే ప్రాజెక్టుకు రూ.2,860 కోట్లు, ఒంగోలు--దొనకొండ రైల్వే ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లు, అనకాపల్లి--కొత్తవలస బైపాస్ ప్రాజెక్టుకు రూ.2,190 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు కొత్త వంతెనల నిర్మాణం ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అమరావతి--విశాఖపట్నం మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు చేయాలని, అలాగే విజయవాడ--ఇటార్సీ, ఖరగ్‌పూర్--విజయవాడ రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచేలా నాలుగు లైన్ల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించారు. అమరావతి, విశాఖపట్నంలో భారీ కోచింగ్ టెర్మినళ్ల ఏర్పాటుకు, రైల్వే పీఎస్‌యూ కార్యాలయాలను అమరావతిలో నెలకొల్పే అంశంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది.

-విశాఖ వాసులకు శుభవార్త.. కొత్త రైళ్లకు పచ్చజెండా

ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే దిశగా ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే స్పందించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు స్లీపర్ సౌకర్యంతో కూడిన వందే భారత్ రైలును నడిపేందుకు ఆయన అంగీకారం తెలిపారు. దీనితో పాటు, విశాఖపట్నం--తిరుపతి మధ్య వగటిపూట సీటింగ్ సౌకర్యంతో మరో ప్రత్యేక రైలును ప్రవేశపెట్టేందుకు కూడా సమ్మతించారు. కొత్తగా నిర్మించిన కనిగిరి--విజయవాడ రైల్వే మార్గంలో ప్రయాణికుల రైలు సేవలను వెంటనే ప్రారంభించాలని సీఎం కోరారు. ముఖ్యమంత్రి వెంట ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా సాగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ రాత్రి ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి విజయ్ బిష్ణోయ్ ఇంట జరిగే పెళ్లి వేడుకలో చంద్రబాబు పాల్గొననున్నారు. చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలోనే బస చేసి, ఆదివారం ఉదయం విజయవాడకు తిరిగి రానున్నారు.

భోగాపురం నుంచి ఢిల్లీకి డైరెక్ట్ ఫ్లయిట్.. రేపటి నుంచే సేవలు

-భోగాపురం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం

-ఉత్తరాంధ్ర నుంచి దేశ రాజధానికి ఇదే తొలి డైరెక్ట్ విమాన సేవ

-ఆకాశ ఎయిర్‌లైన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి అందుబాటులోకి రానున్న సర్వీసులు

-ఉదయం 8:30 గంటలకు భోగాపురం నుంచి ఢిల్లీకి విమానం తిరుగు ప్రయాణం

అక్టోబర్ 24(కదిలించే వార్త):

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి దేశ రాజధాని ఢిల్లీకి తొలిసారిగా నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌లైన్స్ ఈ సర్వీసులను ఆదివారం (అక్టోబర్ 25) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానుంది. ఉత్తరాంధ్ర నుంచి ఢిల్లీకి ఇదే మొట్టమొదటి డైరెక్ట్ ఫ్లైట్ కావడం గమనార్హం. ఈ కొత్త సర్వీసు షెడ్యూల్ ప్రకారం, ప్రతిరోజూ ఉదయం 6:00 గంటలకు ఢిల్లీలో బయలుదేరే విమానం, ఉదయం 8:00 గంటలకు భోగాపురం విమానాశ్రయానికి చేరుకుంటుంది. అనంతరం, ఇక్కడి నుంచి తొలి సర్వీసుగా ఉదయం 8:30 గంటలకు అదే విమానం ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతుంది.ఈ చారిత్రక సేవలను ప్రారంభించడం కోసం విమానాశ్రయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. జీఎంఆర్ సీఈవో/సీసీఏఓ కన్వర్ బీర్ సింగ్ కారా, ఆకాశ ఎయిర్‌లైన్స్ మేనేజర్ భూపతిరాజు అచ్యుత రామరాజు ఈ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి, తొలి ప్రయాణికులకు టికెట్లను స్వయంగా అందజేయనున్నారు.



ఇప్పటివరకు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు ఢిల్లీ వెళ్లాలంటే కనెక్టింగ్ ఫ్లైట్లపై ఆధారపడాల్సి వచ్చేది. ఈ కొత్త డైరెక్ట్ సర్వీసుతో ప్రయాణ సమయం గణనీయంగా ఆదా కావడంతో పాటు ప్రయాణం మరింత సులభతరం, సౌకర్యవంతం కానుంది. ఈ పరిణామం పట్ల ఉత్తరాంధ్ర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీకి తుపాను గండం.. అధికారులతో చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

-బంగాళాఖాతంలో వాయుగుండం

-కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం

-అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశం

-సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేయాలని స్పష్టీకరణ

-సహాయక చర్యల కోసం టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని సూచన

అక్టోబర్ 24(కదిలించే వార్త):

బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశముందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) అధికారులతో ఆయన సమావేశమై వరిస్థితిని అంచనా వేశారు. తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది తుపానుగా మారే ప్రమాదం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. దీని ప్రభావంతో రానున్న మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి వివత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. “తుపాను ప్రభావంతో తీరప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అందువల్ల మత్స్యకారులు వేటకు సముద్రంలోకి వెళ్లకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే వెళ్లిన వారిని వెనక్కి రప్పించే ఏర్పాట్లు చేయాలి” అని ఆదేశించారు. తుపాను ప్రభావితమయ్యే జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సహాయం, సమాచారం అందించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని,



టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో భయాందోళనలు తొలగించాలని, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

వైసీపీలోకి జనసేన సాయికృష్ణ యాదవ్

-కూటమిపాలనలో కుంటుపడిన నగరాభివృద్ధి : జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

- ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లిన ఘనత వైసీపీదే : మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

-పవన్‌కళ్యాణ్‌ను నమ్మి మోసపోయిన యువత : యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న వేళ అనంతపురం నగరంలోని ఒకటో డివిజన్‌కు చెందిన జనసేన సాయికృష్ణ యాదవ్ తన మిత్రబృందంతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖరరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్ర, నాయకులు అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 1వ డివిజన్‌కు చెందిన జనసేన నాయకులు సాయికృష్ణ ఆ పార్టీ కోసం క్రియాశీలకంగా పని చేశారని, అలాంటి వ్యక్తి వైసీపీలోకి రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న పరిణామాలు ప్రజలందరూ గుర్తించుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ శ్రేణులపై కూటమి నేతలు దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ నగరంలో జరుగుతున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అనుసరిస్తున్న ధోరణి, వారి అరాచకాలు, పేదల ఆస్తులను ఎలా కాజేయాలని కుట్రపన్నుతున్నారన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వథంలో నడిపించేది వైఎస్సార్‌సీపీనే అన్నారు. గత వైసీపీ హయాంలో జరిగిన అనంత అభివృద్ధిని.. ప్రస్తుతం రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వంలో నగరాన్ని కుంటుపరిచారన్నారు. ఈ నగరంలో శాంతిభద్రతలు లోపించాయని, అభివృద్ధి జరగాలన్నా.. ప్రశాంతత వాతావరణం ఉండాలన్నా వైసీపీతోనే సాధ్యమన్నారు. జనసేన నుంచి వచ్చిన సాయికృష్ణతోపాటు ఆయన మిత్రబృందం వైసీపీ కుటుంబంలో చేరడం సంతోషించదగ్గ విషయమన్నారు. మేయర్





అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రమేష్ గౌడ్ ఆరోపించారు. కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని, పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, రోడ్లు, పారిశుద్ధ్య పనులు సక్రమంగా సాగడం లేదని రమేష్ గౌడ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో నగరాభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గతంలో అనంత వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. కరోనా సమయంలో, వరదలు సంభవించినప్పుడు ప్రజలకు అండగా నిలిచి సేవలందించిన నాయకత్వం వైసీపీదేనన్నారు. కులమతాలకతీతంగా ఐక్యమత్యంతో ఉండే ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని రమేష్ గౌడ్ సూచించారు. నగర ప్రజల ఆస్తులకు రక్షణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని కోరారు. అనంతపురం నగర ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే నగరపాలక సంస్థలోని 62 డివిజన్లలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో కూటమి అభ్యర్థులకు తగిన సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సాయికృష్ణ యాదవ్ మిత్ర బృందం జనసేన నుంచి వైసీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పవన్‌కళ్యాణ్‌ను నమ్మి యువత పెద్ద ఎత్తున మోసపోయారని తెలిపారు. వైసీపీ హయాంలో సచివాలయ ఉద్యోగాలు కల్పించి వాలంటీర్లను నియమించి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. గత ఎన్నికల సమయంలో వాలంటీర్లకు ప్రతి నెలా రూ.10 వేలు ఇస్తామని చెప్పి చివరకు ఆ వ్యవస్థే లేకుండా చేశారన్నారు. అనంతపురం నగరంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎలా ఉంది? ఈ రెండున్నరేళ్ల కూటమి పాలనలో ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో కబ్జాలు పెరిగిపోయాయని, ప్రజల ఆస్తులకు భరోసా లేకుండాపోయిందన్నారు. అధికార పార్టీ నేతలే రేషన్ దందా చేస్తున్నారని అన్నారు. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు 1వ డివిజన్ అభ్యర్థి షెక్షా, 4వ డివిజన్ అభ్యర్థి ప్రణతిలను గెలిపించాలని కోరారు.

-వైసీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం : సాయికృష్ణ యాదవ్

జనసేన నుంచి వైసీపీలోకి చేరిన సాయికృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. 1, 4వ డివిజన్‌ల వైసీపీ అభ్యర్థులు షెక్షావలి, ప్రణతితోపాటు మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ గెలుపే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానన్నారు. వైసీపీ సిద్ధాంతాలు నచ్చి జనసేన వీడినట్లు చెప్పారు. వైసీపీ బలోపేతం కోసం శాయశక్తులా పని చేస్తానని తెలిపారు.

దర్శకుడు మోహన్ కు సత్కారం.

తెనాలి, అక్టోబర్ 24 (కదిలించే వార్త)



తెనాలి లో సెన్సార్ బోర్డ్ సభ్యులు, దర్శకుడు మోహన్‌కు మా-ఎపి గౌరవ సత్కారం. ఆదివారం స్థానిక మా-ఎపి ప్రధాన కార్యాలయంలో మోహనకు గౌరవ సత్కారం జరుగుతుందని మా- ఏపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.సినిమా పరిశ్రమలోని వివిధ రంగాల్లో విశేష అనుభవంగల దర్శకుడు మోహన్ సేవలను గుర్తిశీచిన కేంద్ర ప్రభుత్వం సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమించారని ఆయన పేర్కొన్నారు.స్టేట్ ఇన్ఫ్లుయెన్సర్ అవార్డు తీసుకున్న దర్శకుడు మోహన్ ఆంధ్ర పర్యటన సందర్భంగా మా - ఏపి గౌరవిస్తుందని ఆయన వివరించారు.ప్రస్తుతం మంచు లక్ష్మితో ఒక ప్రయోగ్నత్మక చిత్రానికీ ప్రాధమిక చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మా - ఏపి కార్యవర్గ సభ్యులను ఆహ్వానిస్తున్న ట్లుగా దిలీప్ రాజా చెప్పారు.

అయోడిన్ ఉప్పు -తొలగు అనారోగ్యము ముప్పు... డి ఎం అండ్ హెచ్ ఓ



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :



అయోడిన్ ఉప్పు వాడకం వల్ల అనేక అనారోగ్య రుగ్మతలు తొలగిపోతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జాతీయ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవం సందర్భంగా అయోడిన్ ఉప్పు ఆవశ్యకతను వివరిస్తూ ఆయన శనివారం స్థానిక శ్రీకృష్ణదేవరాయ ప్రాథమిక పాఠశాల లో అయోడిన్ లోఫ రుగ్మతల నివారణ వారోత్సవ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయోడిన్ మానవ శరీరానికి అత్యంత అవసరమైన పోషక పదార్థమని పేర్కొన్నారు. అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల లోపించడం, గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు), గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, శిశువుల్లో పుట్టుకతో వచ్చే లోపాలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వివరించారు. వారం రోజులపాటు అయోడిన్ ఆవశ్యకతపై అవగాహన సదస్సులు జిల్లా అంతట నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, వైద్యాధికారి సుకుమార్ రెడ్డి, సామాజిక కార్యకర్త శ్రీరాములు ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రికెట్ ప్రతిభకు ఆర్డీటీ టాలెంట్ హంట్ ద్వారా ప్రోత్సాహం

-నేడు అనంత క్రీడా గ్రామంలో టాలెంట్ హంట్ రెండో దశ రెండవ రోజు

-ధర్మవరం, కదిరి అండర్ 15 విభాగం నుంచి 71 మంది హాజరు

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ క్రికెట్ డెవలప్మెంట్ ఆర్డిటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

అనంతపురం: గ్రామీణ క్రికెట్ ప్రతిభకు ఆర్డిటి టాలెంట్ హంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సాహాన్ని అందిస్తుందని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ఋ) ప్రోగ్రామ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ అనంతపురం జిల్లాలోని యువతకు మంచి అవకాశాలు కల్పిస్తున్నారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టాలెంట్ హంట్ రెండో దశ నేడు ఆర్డిటి క్రీడా మైదానంలో రెండోవ రోజు సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టాలెంట్ హంట్ రెండో దశ సెలక్షన్స్ రెండో రోజు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. ఆర్డీటీ క్రికెట్ గ్రౌండ్‌లో అక్టోబర్ 24, 2026న నిర్వహించిన ఎంపికలకు ధర్మవరం నియోజకవర్గం, కదిరి ప్రాంతాల నుంచి మొత్తం 71 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ధర్మవరం, కదిరి ప్రాంతాల నుంచి వచ్చిన యువ క్రీడాకారులు సెలక్షన్స్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ





సందర్భంగా క్రీడాకారుల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను సెలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి దశ సెలక్షన్స్ కు ఎంపిక చేయనున్నట్లు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పించేందుకు ఆర్డీటీ చేపట్టిన ఈ టాలెంట్ హంట్‌కు ధర్మవరం, కదిరి ప్రాంతాల నుంచి మంచి స్పందన లభించింది అని తెలిపారు

ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ ప్లేయర్ వెంకటేష్, కోఆర్డినేటర్ ప్రవీణ్, సెలెక్టర్లు ప్రదీప్, విజయరాజు, యోగానంద, ప్రశాంత్ రెడ్డి కోచ్ లు రఫీ, ఇనయతుల్ల, రాజశేఖర్ పాల్గొన్నారు. ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండోవ దశకు ఎంపిక అయిన అనంతపురం పట్టణ అండర్-15 క్రికెటర్లకు రేపు సెలక్షన్స్ అక్టోబర్ 25, ఆదివారం ఉదయం 9 గంటలకు ఆర్డీటీ క్రీడా మైదానంలో అనంతపురం పట్టణానికి చెందిన యువ క్రికెటర్లకు సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఆర్డీటీ టాలెంట్ హంట్ కమిటీ తెలిపింది.

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్లు (POs), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు (APOs) రెండో విడత శిక్షణ



అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా నవంబర్ 1, 2026న నిర్వహించనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ విధులపై జిల్లా వ్యాప్తంగా నియమితులైన 1,654 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని అనంతపురంలోని చీన-44 వద్ద గల నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని రెండు బ్యాచ్‌లుగా నిర్వహించారు. మొదటి బ్యాచ్‌కు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రెండో బ్యాచ్‌కు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఎన్నికల విధుల్లో అనుభవం ఉన్నవారైనా, తొలిసారిగా విధులు నిర్వహిస్తున్నవారైనా ఎన్నికల నిబంధనలు, విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శిక్షణలో వివరించే అంశాలను శ్రద్ధగా విని, సందేహాలను నివృత్తి చేసుకుని, ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సూచించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. అయ్యాబ్ హుస్సేన్ మాట్లాడుతూ, ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించడంలో పోలింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ఎన్. రోశయ్య పోలింగ్ కేంద్రంలో నియమితులైన ఎన్నికల సిబ్బంది విధుల విభజన, సిబ్బంది మధ్య సహకారం, సమన్వయం, ఎన్నికల నిర్వహణ ప్రక్రియ తదితర అంశాలను స్లైడ్‌ల ద్వారా వివరించారు. మరో మాస్టర్ ట్రైనర్ ఎర్రిస్వామి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి, వివిధ ఫారమ్‌ల వినియోగం, వాటి నిర్వహణ విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు నారాయణ రెడ్డి, రవికుమార్‌తో పాటు వివిధ మున్సిపాలిటీల నుంచి నియమించబడిన మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సేవా పథకం (NSS), ప్రారంభోత్సవ కార్యక్రమం, అవగాహన సదస్సు ముదిగుబ్బ





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

జాతీయ సేవా పథకం (NSS), ప్రత్యేక శిబిరంలో, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, అనంతపురము కు చెందిన నాల్గవ సంవత్సరం బి.ఎస్సి. (ఆనర్స్) వ్యవసాయ విద్యార్థులు మదిగుబ్బ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోపొల్గొన్నారు, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డా. బి. రవీంద్రనాథ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణ సమాజాల అభివృద్ధిలో సామాజిక సేవ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. స్వచ్ఛ భారత్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలతో పాటు మదర్ థెరిసా, అన్నా హజారే వంటి మహనీయుల సేవా స్ఫూర్తి గ్రామీణ జీవితంలో సానుకూల మార్పులను తీసుకురాగలవని డా. బి. రవీంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం యువత చురుకుగా పాల్గొని తమ వంతు సహకారం అందించాల్సిన ఆవశ్యకతను ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులు హాజరయ్యారు:

-శ్రీ పరమేశ్వర్ రెడ్డి గారు -- పంచాయతీ కార్యదర్శి.

శ్రీ ప్రసాద్ గారు -- ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మదిగుబ్బ గ్రామం. ఈ సందర్భంగా అతిథులు తమ ప్రేరణాత్మక సందేశాలను అందించారు. డా. బి. రవీంద్రనాథ రెడ్డి గారు గ్రామీణాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, జాతీయ సేవా పథకం (NSS) ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని అభినందించారు. శ్రీ పసాద్ గారు గ్రామంలో ఉన్న అభివృద్ధి అవసరాలను వివరించి, గ్రామ సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని, గ్రామ సమస్యలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అదనంగా, శ్రీ ఎ. సాయి అంజన్ కుమార్ గారు, జాతీయ సేవా పథకం (NSS) ప్రోగ్రామ్ ఆఫీసర్, ఇతర అధ్యాపకులు మరియు శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, అనంతపురము కు చెందిన నాల్గవ సంవత్సరం బి.ఎస్సి. (ఆనర్స్) వ్యవసాయ విద్యార్థులు 66 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో, గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి ఒక వారం పాటు చేపట్టనున్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ సమాజం యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం ఈ శిబిరం యొక్క ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేక శిబిరం యొక్క లక్ష్యాలు, ప్రణాళికలు మరియు వారమంతా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు గప్పార్, షఫీలతోపాటు వారి మిత్రబృందం వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, సీఈసీ సభ్యులు నదీం అహ్మద్, మాజీ మేయర్ వసీం, మాజీ పక్ష్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్‌ల ఆధ్వర్యంలో శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అనంతపురం నగరంలో ఎప్పుడు లేనివిధంగా బీజేపీకి అవకాశం కలిస్తుందని, ప్రశాంత అనంతపురం నగరాన్ని కలుషితం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. అదేవిధంగా జగన్ మోహన్ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి వైసీపీలోకి చేరామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మాజీ చైర్మన్ హరీష్ యాదవ్, మాజీ డివ్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ జావీద్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నదీమ్, 21వ డివిజన్ వైసీపీ అభ్యర్థి ఖాజావీర్, ఆస్సర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక



అనంతపురం, అక్టోబర్ 24 :

నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు గప్పార్, షఫీలతోపాటు వారి మిత్రబృందం వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, సీఈసీ సభ్యులు నదీం అహ్మద్, మాజీ మేయర్ వసీం, మాజీ పక్ష్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్‌ల ఆధ్వర్యంలో శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అనంతపురం నగరంలో ఎప్పుడు లేనివిధంగా బీజేపీకి అవకాశం కలిస్తుందని, ప్రశాంత అనంతపురం నగరాన్ని కలుషితం చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. అదేవిధంగా జగన్ మోహన్ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి వైసీపీలోకి చేరామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మాజీ చైర్మన్ హరీష్ యాదవ్, మాజీ డివ్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ జావీద్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నదీమ్, 21వ డివిజన్ వైసీపీ అభ్యర్థి ఖాజావీర్, ఆస్సర్, బాషా తదితరులు పాల్గొన్నారు

వర్షంలోనూ జోరుగా వైసీపీ అభ్యర్థుల ప్రచారం..













-33, 32, 26 డివిజన్లో వైసీపీ ప్రచారం

-మేయర్ అభ్యర్థి రమేష్, డివిజన్ల కార్పొరేట్ అభ్యర్థులను గెలిపించండి

-ప్రజలను కోరిన మాజీ ఎమ్మెల్యే అనంత

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

వర్షం కురుస్తున్నా అనంతపురం నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరు తగ్గలేదు. వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, 33, 32, 26 డివిజన్ల కార్పొరేట్ అభ్యర్థులతో కలిసి ప్రజలను కలిశారు. శనివారం నగరంలోని 33, 32, 26 డివిజన్లలో వైసీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్‌తో పాటు కార్పొరేట్ అభ్యర్థులు షేక్ దిల్ షాద్, ఎస్. స్వాతి, రామలక్ష్మి ప్రచారంలో పాల్గొన్నారు.? ఈ సందర్భంగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ మేయర్ మహ్మద్ వసీం, సీనియర్ నాయకుడు అనంత చంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను, అలాగే డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. వర్షం ఉన్నప్పటికీ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగడంతో పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం కనిపిస్తోంది. అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాల మైదానంలో వైసీపీ మేయర్ అభ్యర్థి ప్రచారం







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మైదానానికి వచ్చిన ప్రజలు, పాదచారులను కలిసి వైసీపీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రచారంలో ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్ల కూటమి పాలనతో ప్రజలు విసిగిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతపురం నగరంలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించేలా పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :

అనంతపురం జిల్లా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి గ్రామ వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి ఆయన అనుచరులతో కలసి వైసీపీ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలోకి గ్రామ టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ చౌదరి, బోయ రామాంజనేయులు, వడిపాటి నారాయణ, మల్లికార్జున, పీ తిమ్మారాయుడు ఆధ్వర్యంలో ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు..

రూ.750కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తాం











- మున్సిపల్ ఎన్నికల కూటమిని గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- కూటమి అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే విస్తృతంగా ప్రచారం
- వర్షంలో సైతం కొనసాగిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రచారం
- మేము అధికారంలోకి వచ్చాక నగరంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైన్లు వేశాం
- కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సమగ్ర ప్రగతి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :





కూటమి అభ్యర్థి మేయర్ అయితే 750కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం ఉదయం ఆయన వలు డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నవోదయ కాలనీ పరిధిలోని 25, 27, 28, 29 డివిజన్లతో పాటు, 26వ డివిజన్, బుడ్డప్ప నగర్‌లోని రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ సర్కిల్, మరువకొమ్మ కాలనీ, 23వ డివిజన్ వవర్ ఆఫీస్ వాల్మీకి విగ్రహం పరిసర ప్రాంతాలలో ఆయన ప్రచారం సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో 26వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి అలివేలమ్మ, 27వ డివిజన్ అభ్యర్థి సరస్వతి, 28వ డివిజన్ అభ్యర్థి రామేశ్వరి, 29వ డివిజన్ అభ్యర్థి రాజేశ్వరి, 25వ డివిజన్ టిడిపి అభ్యర్థి సోనియా, 23వ డివిజన్ జనసేన అభ్యర్థి కాలేషాలతో కలిసి ఎమ్మెల్యే కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ కూటమిని గెలిపించాలని కోరారు. వర్షంలో సైతం ప్రచారం కొనసాగించారు. ప్రచారానికి వెళ్లిన ప్రతి చోటా మహిళలు, వృద్ధులు, యువత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికారు. మా కాలనీల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారమయ్యాయని స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హర్షం వ్యక్తం చేస్తూ కూటమికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత రెండున్నరేళ్లుగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం వల్ల నగరంలో కనీసం స్ట్రీట్ లైట్లు కూడా వేయని దుస్థితిని చూశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నగరంలో కోట్లాది రూపాయలతో కొత్త రోడ్లు, డ్రైన్లు నిర్మించి చూపించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌ల నేతృత్వంలో రాష్ట్రానికి 25 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ పథకాలను వేగంగా అమలు చేస్తున్నామని, స్త్రీ శక్తి వథకం ద్వారా శ్రీకాకుళం నుండి హిందూపురం వరకు ఉన్న మహిళలకు, అలాగే దివ్యాంగులకు ఉచిత ప్రయాణాలు కల్పిస్తూ.. పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా కల్పించామని వివరించారు. అనంతపురం నగర ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం కేవలం ఈ నగరానికే 1400 కోట్ల రూపాయల అభివృద్ధి, సంక్షేమ పథకాల నిధులను అందించిందన్నారు. నగరానికి గత 20 నుండి 30 ఏళ్ల కాలంగా పెండింగ్‌లో ఉండిపోయిన డంపింగ్ యార్డ్ వ్యర్థాల సమస్యను యుద్ధప్రాతిపదికన క్లియర్ చేస్తున్నామన్నారు. రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో నగరంలో పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయడంతో పాటు అధునాతన పార్కులు, ఇతర ప్రజా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉన్నందున అనంతపురంలో ఎన్డీఏ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అజేష్ ను, కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నగర ప్రజల దశాబ్దాల కల అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం 750 కోట్ల రూపాయల భారీ వ్యయంతో ఇప్పటికే డీపీఆర్ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని వెల్లడించారు. గతంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సహకారంతో ఏడాది కాలంలోనే ఈ ప్రతిష్టాత్మక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును నగరానికి తీసుకువచ్చి పూర్తి చేసి చూపిస్తామన్నారు. ఇక్కడ కూటమి అభ్యర్థులు గెలిస్తేనే నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు డబుల్ ఇంజన్ వేగంతో ముందుకు సాగుతాయని, మేధావులు, ప్రజలంతా ఆలోచించి కూటమి వైపు నిలబడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, జయరాం నాయుడు, సుధాకర్ యాదవ్, ఫిరోజ్ అహ్మద్, సాకే లక్ష్మీనరసింహా, తొండపునాటి రమేష్, రంగాచారి, బాలాంజనేయులు, కట్టుబడి బాబాజీ, మంజుల, సరోజమ్మ, పుల్లన్న, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో 'అనంత' దూకుడు









- -అడుగడుగునా నీరా'జనాలు'
- -డప్పువాయిద్యాలతో ఘన స్వాగతం..
- -ప్రతి ఇంటా ఆత్మీయ పలకరింపు
- -అభివృద్ధి జరగాలంటే.. ఫ్యాన్‌కు ఓటెయ్యాలి
- -ప్రచారంలో అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 24 :









అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా పాల్గొంటున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ నేతృత్వంలో నగరంలోని వలు డివిజన్లలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 55, 56, 57, 59వ డివిజన్లలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, కార్పొరేటర్ అభ్యర్థులు అశోక్‌కుమార్‌రెడ్డి, టీవీ చంద్రమోహన్‌రెడ్డి, ఎం.రాజేశ్వరి, అనిల్‌కుమార్ గౌడ్ ప్రజలతో మమేకమయ్యారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలన, తాజా రెండున్నరేళ్ల పాలనపై ప్రజలకు వివరణ ఇచ్చారు. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయని విధానాన్ని అనంత వెంకటరామిరెడ్డి, రమేష్ గౌడ్ గుర్తు చేశారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం సరైన దృష్టి పెట్టడం లేదని వారు ఆరోపించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి వథంలోకి తీసుకెళ్తామని వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నగర అభివృద్ధి కోసం తనను, పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

-వర్షంలోనూ జోరుగా వైసీపీ అభ్యర్థుల ప్రచారం..

వర్షం కురుస్తున్నా నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరు తగ్గలేదు. వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్, 1, 4, 33, 32, 26వ డివిజన్ల కార్పొరేట్ అభ్యర్థులతో కలిసి ప్రజలను కలిశారు. శనివారం నగరంలోని 33, 32, 26 డివిజన్లలో వైసీపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌తో పాటు కార్పొరేట్ అభ్యర్థులు షెక్షావలి, ప్రణతి, షేక్ దిల్‌షాద్, ఎస్.స్వాతి, రామలక్ష్మి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మేయర్ మహ్మద్ వసీం, సీనియర్ నాయకుడు అనంత చంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను, అలాగే డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. వర్షం ఉన్నప్పటికీ కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగడంతో పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం కనిపిస్తోంది. అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710